




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన

## మంత్రి జూపల్లి కృష్ణారావు






## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కష్టంగా కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి
- ప్రజా పాలనలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు 4 కోట్ల 30 లక్షలు
- జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**బోథ్,సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమామే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను ఎంపీ గొడం నగేష్,ఎమ్మెల్సీ దండే విఠల్, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్‌లతో కలిసి ప్రారంభించారు.అనంతరం బోథ్ సమీపంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో ( మిగితా...2లో )

పత్తి కొనుగోలు ప్రక్రియకు

## రైతులను సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి, పోలీసుశాఖ అధికారి, సి.సి.ఐ. ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను పత్తి పంట కనీస మద్దతు ధరకు క్వింటాల్కు 8 వేల 110 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, గతంలో పోలిస్తే క్వింటాల్కు 589 రూపాయలు పెంచడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ నివేదిక ప్రకారం 2025-26లో జిల్లాలో 1 లక్షా 61 వేల 193 ఎకరాలలో పత్తి పంట సాగు చేయడం జరిగిందని, 13 లక్షల 33 వేల 811 క్వింటాళ్ళ పత్తి పంట దిగుబడి అంచనా వేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో సి.సి.ఐ. ద్వారా 4 పత్తి కొనుగోలు కేంద్రాలు, 11 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రోజులో 20 వేల క్వింటాళ్ళు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి కొనుగోలు, బిల్లుల చెల్లింపులకు ఆధార్ కార్డు ఐరిస్, వేలిముద్రలతో అనుసంధానం జరిగి ఉండాలని, సి.సి.ఐ. ద్వారా పట్టాదారులు, కౌలుదారులు,

ఇందిరమ్మ ఇండ్ల పేరిట

## ఇసుక దందా



అటవీ భూములను పరిరక్షించాల్సిన

## భాద్యత ప్రతి ఒక్కరిదీ

- సింగరేణి పర్యావరణ ,అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్

**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి పర్యావరణ , అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్ బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డితో కలిసి గురువారం పర్యటించారు.గోలేటి ఉపరితల గని పరిధిలోని అటవీ శాఖ భూములు, వృక్షాల వివరాలను ఏరియా అధికారుల ద్వారా తెలుకున్నారు.అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకొని జిల్లా అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. గోలేటి ఉపరితల గని అటవీ శాఖ అనుమతులు త్వరగా వచ్చేలా చూస్తున్నామని తెలిపారు. గోలేటి సి హెచ్ పి వద్ద మొక్కలు నాటారు. గతంలో నాటిన మొక్కలను పరిశీలించారు.అటవీ భూములను పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్. తిరుపతి, బయ్యు మొగిలి,ఎస్ఓ టు జీఎం కె.రాజమల్లు,గోలేటి ఓసి పీవో ఎన్. ఉమాకాంత్,సిహెచ్పి ఇంచార్జి కోటయ్య,ఎస్టేట్ అధికారులు సాగర్, రజినీకాంత్, జూనియర్ ఫారెస్ట్ అధికారిణి సుష్మ తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టం సర్వే, యూరియా పంపిణీ ప్రక్రియ

## పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో పంట నష్టం సర్వే, యూరియా పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఏర్పడిన పంట నష్టం, యూరియా పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ( మిగితా..3 లో )

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు

## కడెం ప్రాజెక్ట్ 5 గేట్లు ఎత్తివేత




## అభివృద్ధి పనులను

నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

3లో



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కష్టంగా కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి - ప్రజా పాలనలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు - మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు 4 కోట్ల 30 లక్షలు - జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మొదటి పేజీ తరువాయి...**



4 కోట్ల 15 లక్షలతో నిర్మించిన డార్మెటరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కష్టంగా కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. బాగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తేవాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అరా తీశారు. అనంతరం పరిచయ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, మహిళ సంఘాలకు చెక్కుల పంపిణీ, నూతన రేషన్ కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎవరైనా డబ్బులు అడిగితే 9848014089 నంబరుకు మెసేజ్ చేయాలని సూచించారు. ఆయా శాఖలలో వచ్చిన దరఖాస్తులు ఏ అధికారి దగ్గర పెండింగ్ ఉంచకుండా పదిహేను రోజుల్లో పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలనలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. బోథ్ నియోజకవర్గంలో ఐదు వేల మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఒక్కో ఇల్లు 5 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని ఒక్క బోథ్ నియోజకవర్గంలోనే 250 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకోలేని వారికి మహిళ సంఘాలు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి కట్టించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బోథ్ నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులు 13 వేల మంది రేషన్ కార్డులలో 10,280 రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, జిల్లాలో 60,534 మహిళ సంఘాలు ఉన్నాయని వడ్డీలేని రుణాలు 4 కోట్ల 30 లక్షలు ఇచ్చామని, 159 సంఘాల ద్వారా కోటి ముప్పై లక్షలు ఇచ్చామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్, సెప్టెంబర్'11,సూర్య మేజర్ న్యూస్**

బోరజ్. మండలంలోని పిప్పరవాడలో ఇందిరమ్మ ఇల్లును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశంలో ఆయన పాల్గొన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ఆలోచన అని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ నగేష్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి గ్రంథాలయంచైర్మన్ మల్లెపూల నర్సయ్య అదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి, జైనథ్ మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దందా

**అదిలాబాద్: (ఇంద్రవెల్లి) సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సంక్షేమ పథకాలను సైతం అక్రమ దందాలకు వాడుకుంటున్న శ్రేణులు బయటపడ్డాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను తరలిస్తున్న



రెండు ట్రాక్టర్లను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. గురువారం ఇంద్రవెల్లి మండల లోని డోంగర్‌గావ్ గ్రామ సమీప వాగులో జరుగుతున్న ఇసుక రవాణాపై సమాచారం అందుకున్న ఎఫ్ఎస్ఓ చంద్రారెడ్డి వెంటనే సిబ్బందితో చేరుకొని వాహనాలను స్వాధీనం చేసుకొని ఇచ్చోడ అటవీ శాఖ కార్యాలయానికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇళ్లు కట్టడానికి ఉద్దేశించిన పథకం పేరుతో అక్రమ దందాలు జరగడం విచారకరం. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎఫ్ఎస్ఓ హెచ్చరించారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ గంగారం, బిట్ ఆఫీసర్ రాజు , టిఏ సంజీవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు తప్పని తిప్పలు

**- గంటల తరబడి 102 కొరకు రోడ్డుపై వేసి చూస్తున్న గర్భిణీలు**

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :** మండలం డబ్బా బారేగుడ గ్రామాలకు చెందిన గర్భిణులకు 102 వాహనం డ్రైవర్ అతి ఉషారు చూపించడంతో గర్భిణీలు రోడ్డుపై వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు.గర్భిణీ స్త్రీలకు ఆషా వర్కర్లు అందుబాటులో లేకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సిన 102 వాహనాల డ్రైవర్లు అతి ఉత్సాహం చూపిస్తూ వాహనాన్ని ఆపకుండా వెళ్లి పోవడంతో నిండు గర్భిణీలు రోడ్డుపై వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది. దీంతో నిండు గర్భిణీ స్త్రీలు రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు 102 వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యంతో కిలో మీటర్ల వరకు కాలినడకన వెళ్ళి రోడ్డుపై గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి అయినప్పటికీ 102 వాహనం గంటల తరబడి రాకపోవడం వచ్చిన డ్రైవర్ ఆపకుండా వెళ్లి పోవడం గర్భిణి స్త్రీలకు అష్టకష్టాలు తప్పడంలేదని గ్రామస్తులు వాపోయారు.



## పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**



నాన్-డియస్ రైతులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, సి.సి.ఐ. శాఖల అధికారులు, రైతుల తరుపున ఒక ప్రతినిధితో లోకల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీ సభ్యులు కొనుగోలు ప్రక్రియ, నాణ్యత పరిశీలన, రైతు సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పత్తిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పత్తి రవాణా సమయంలో వాహనాలను అడ్డుకునే అనధికారులు, దళారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని పి.డి. యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో వే-బ్రిడ్జ్ వద్ద బరువులో ఎలాంటి తేడాలు లేకుండా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులను సందర్శించి అగ్ని నిరోధక ఏర్పాట్లను పరిశీలించి నివేదిక అందించాలని తెలిపారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో రైతుల ఫిర్యాదులు, సందేహాల కొరకు వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో తేమ శాతం పరిశీలన రిజిస్టర్లు నిర్వహించాలని, మార్కెటింగ్ శాఖకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అదనపు సిబ్బందిని అందించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో పత్తి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియా, సింగరేణి

### 2025-26 వార్షిక క్రీడలు

### బాస్కెట్బాల్ పోటీలు

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి 2025-26 వార్షిక క్రీడల్లో భాగంగా బాస్కెట్బాల్ పోటీలు నిర్వహించబడ్డాయి. మొదటి మ్యాచ్: ఆర్ కె 7 గ్రూప్, ఆర్ కె 6 గ్రూప్ పై గెలిచింది. రెండవ మ్యాచ్: అదర్ డిపార్ట్మెంట్ గ్రూప్,ఎస్ ఆర్ పి గ్రూప్ పై గెలిచింది. ఫైనల్ మ్యాచ్: అదర్స్ గ్రూప్ మరియు ఆర్కే సెవెన్ గ్రూప్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అదర్స్ గ్రూప్ విజేతగా నిలిచింది. ఆర్కే సెవెన్ గ్రూప్ రన్నరప్‌గా నిలిచింది.



## అమరుల త్యాగాలు మరువలేనివి

**- ఎఫ్డిఓ రామ్మోహన్**

**జన్నారం, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :**

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎఫ్డిఓ రామ్మోహన్ అన్నారు. జాతీయ అటవీ అమర వీరుల దినోత్సవం సందర్భంగా గురువారం జన్నారం అటవీ డివిజన్ కార్యాలయ ఆవరణలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ వన్యప్రాణులను రక్షించే క్రమంలో ప్రాణాలు అర్పించిన అటవీ సిబ్బందిని ఎప్పటికీ స్మరించుకోవాలి అని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, శ్రీధరా చారీ, డిఆర్ఓ మమత, సెక్షన్ ఆఫీసర్లు రవి, హనుమంతరావు, కృష్ణారావు, భోజ్య నాయక్, నహీదా ఫర్విన్, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



### బదిలీ వెలుతున్న అధికారికి

## ఘన సన్మానం

**నస్పూర్,సూర్య మేజర్ న్యూస్ :**

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కె- 7 గ్రూప్ ఇంజనీర్ రాజా రవిచరణ్ బదిలీపై రామగుండం ఏరియాకి వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్కె-7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్, ఆర్కె-7 గని మేనేజర్ తిరుపతి గ్రూప్ ఇంజనీర్ రాజా రవిచరణ్‌ని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏజెంట్ రాజేందర్, గని మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల రీత్యా బదిలీలు సహజమని రాజా రవిచరణ్ ఆర్కే 7 గ్రూప్ గనులకు విశిష్ట సేవలు అందించారని వారిని కొనియాడుతూ ఉన్నత స్థాయికి చేరుకొని మరల శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చి సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కె -7 న్యూటెక్ రక్షణ అధికారి కొట్టే రమేష్, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్ , తదితర అధికారులు పాల్గొన్నారు.



# గిరిజనుల ఆర్థిక బలోపేతమే లక్ష్యం

- ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద నివాళులు
- అమరుల బహుళార్థక స్మారక భవనం ప్రారంభం - గిరిజనులకు వాహనాల పంపిణీ
- గిరిజన సమస్యల పరిష్కారంలో సేవా కార్యక్రమాలకు పిలుపు
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**సిరికొండ, (ఇంద్రవెల్లి), సూర్య మేజర్ న్యూస్**

గిరిజనుల అభివృద్ధి కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి, మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్దకు చేరుకున్న ఆయన అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు ఘనంగా స్వాగతించి సన్మానించారు. ప్రభుత్వం నిర్మించిన అమరుల బహుళార్థక స్మారక భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు వాహనాల పంపిణీ ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించడం లక్ష్యమని చెప్పారు. ఈ వాహనాలు కేవలం రవాణా సాధనాలు కాకుండా





ఆదాయ వనరులుగా మారుతాయని పేర్కొన్నారు. ప్రతి గిరిజన కుటుంబం స్వయం సమృద్ధిగా మారేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇంద్రవెల్లి స్మారక భవనం గిరిజన చరిత్రకు ప్రతీకగా, గిరిజన ఆత్మవిశ్వాసానికి నూతన ఊపునిస్తుందని మంత్రి తెలిపారు. అభివృద్ధి అంటే కాంక్రీటు కట్టడాలు మాత్రమే కాకుండా వెనుకబడిన వర్గాలు సమాజంలో ముందుకు రావడమని స్పష్టం చేశారు. గిరిజన సమస్యల పరిష్కారంలో సేవా కార్యక్రమాలతో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాహనాలను పొందిన గిరిజన లబ్ధిదారులు మంత్రి జూపల్లి కృష్ణారావు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఇంద్రకరణ్ రెడ్డి, దండె విఠల్, సుగుణ, ఆడే గంజేందర్, శామ్ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఆనందిత ఫౌండేషన్ సేవలు అభినందనీయం - డీఈఓ భోజన్న

**నిర్మల్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తూ వారి నైపుణ్యాలను పెంపొందించడానికి ఆనందిత ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) దర్శనం భోజన్న అన్నారు,ఈ సందర్భంగా ఫౌండేషన్ సేవలను ఆయన ప్రశంసించారు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మోటివేషన్, నైతిక విలువలు, మరియు కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై ఆనందిత ఫౌండేషన్ తరచుగా శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది, ఈ సేవలకు గాను, ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ డీఈఓ భోజన్నను ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమం అనంతరం, డీఈఓ భోజన్న మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన ఈ నైపుణ్యాలను పెంపొందించడానికి ఆనందిత ఫౌండేషన్‌కు విద్యాశాఖ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.



### పంట నష్టం సర్వే, యూరియా పంపిణీ ప్రక్రియ

## పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాలో భారీ వర్షాలు కురిసినందున దాదాపు 15 వేల ఎకరాల వరకు పంట దెబ్బతిన్నందున పంట నష్టం సర్వే నిర్వహించి వెంటనే నివేదికలు అందించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పంట నష్టపోయిన రైతుల వివరాలు మాత్రమే నమోదు చేయాలని, అనర్హుల పేర్లు జాబితాలో ఉండకూడదని తెలిపారు. త్వరలో జిల్లాకు వచ్చే యూరియా పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, చిన్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా కార్యచరణ రూపొందించి, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పంపిణీ కేంద్రాల వద్ద ఉండి పరిస్థితిని సమీక్షించాలని తెలిపారు. జిల్లాలోని ఏ ఒక్క రైతుకు కూడా ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటి, మనోహర్, మిలింద్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు - కడెం ప్రాజెక్ట్ 5 గేట్లు ఎత్తివేత

**కడెం, సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుందని గురువారం ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 44091 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 55565 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 697.125 అడుగులు 3.994 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాలకు ఎవరు కూడా వెళ్లకూడదని ప్రాజెక్టు అధికారులు సూచిస్తున్నారు.

### మంత్రి జూపల్లికి ఘన స్వాగతం పలికిన కంది శ్రీనివాస రెడ్డి

**మావల, సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్:** జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్,పర్యాటక శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆదిలాబాద్ లో ఘన స్వాగతం లభించింది. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మావల బైపాస్ వద్ద పుష్పగుచ్ఛాలు అందించి,శాలువాతో సత్కరించారు.అనంతరం స్థానిక పెన్ గంగా అతిథి గృహం వరకు ర్యాలీగా తరలి వచ్చారు. గెస్ట్ హౌజ్ వద్ద మంత్రి పోలీసుల గౌవ వందనం స్వీకరించారు.



## అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్ధన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులుతో పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. స్వచ్ఛభారత్ పథకం క్రింద బహిరంగ మల, మూత్ర విసర్జనను నియంత్రిస్తూ చేపట్టిన



వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిధిలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణానికి అనువైన స్థలాలను పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గుర్తించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. 2 సింగిల్ యూజ్ వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ క్రింద మంజూరైన నిధులను సద్వినియోగపర్చాలని తెలిపారు. కమ్యూనిటీ కాంప్లెక్స్, చైల్డ్ కేర్ యూనిట్లు, వర్కింగ్ ఉమెన్ వసతి గృహాలు, వృద్ధాశ్రమాలు, సి.సి.రోడ్లు, మురుగు కాలవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి భవనం, ప్రహారీగోడలు, మూత్రశాలలు, త్రాగునీరు ఇతర నిర్మాణ పనులు, సౌకర్యాల కల్పనలో పనులు వేగవంతం చేయాలని, ప్రారంభం కాని నిర్మాణాల కొరకు స్థలాలను గుర్తించాలని, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టే నిర్మాణాలకు ఇసుక ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కు

### పాలజ్ గణేశుని లడ్డు

**భైంసా టౌన్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

మహారాష్ట్రలోని సుప్రసిద్ధ పాలజ్ కర్ర వినాయకుని మహిమాన్విత లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకున్న కుబీర్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ సాప పండరి గురువారం భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి గణేశుని లడ్డు ప్రసాదాన్ని అందించడం జరిగింది.అనంతరం డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ కుబీర్ మండల కేంద్రంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.




### బోథ్ నియోజకవర్గ సమస్యలను

## పరిష్కరించండి

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:**

బోథ్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి బోథ్ నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీసుకెళ్లారు. మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రితో కలిసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పటూ చేయాలని, పొచ్చర ఎక్స్ రోడ్డు నుంచి




బోథ్ వరకు సెంట్రల్ లైటింగ్ తో డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న జలపాతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. బరంపూర్ నుంచి మోర?ండి వచ్చే రోడ్డు ఘాట్ కటింగ్ త్వరగా చేయించాలని కోరారు. బోథ్ నియోజకవర్గంలో గల ప్రముఖ జలపాతాలు కుంటాల, పొచ్చర, గాయత్రి, కనకాయి ల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. బజార్ హత్నూర్ మండలంలోని దేగామ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యల పై స్పందించిన మంత్రి పరిష్కరించడానికి తన వంతుగా ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే అన్నారు.

### ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు

# వైద్యుల నియామకం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్ :

జిల్లాలోని ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యుల నియామకం ప్రక్రియ చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లాలో గల ఏరియా ఆసుపత్రి, సామాజిక ఆసుపత్రులలో పని చేసేందుకు 23 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్), ఎం.బి.బి.ఎస్. పోస్టుల భర్తీ కొరకు జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకుల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంటర్వ్యూకు 15 మంది హాజరయ్యారని, వీరిలో 2 స్పెషలిస్ట్ డాక్టర్లు, 11 మంది ఎం.బి.బి.ఎస్. డాక్టర్లు ఎంపిక అయ్యారని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నియామకం ద్వారా ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై

### సమీక్ష సమావేశం నిర్వహించిన డైరెక్టర్ పి.పి

### - ప్రతి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువవుతుంది- సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు.

బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షా సమావేశం



నిర్వహించారు. అనంతరం కే.కే ఓ.సీ.పీ, పి.ఓ.బి ప్లాంటును సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అంతే కాకుండా కే.కే ఓ.సీ లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పి.ఓ.బి ప్లాంట్ పనుల యొక్క వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, కె.కె ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రామరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఏరియ సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అటవీ అమరులకు నివాళి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:

జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం అందర్భంగా బెల్లంపల్లి ఎఫ్ డీ వో కార్యాలయం, ఫారెస్ట్ రేంజ్ అధికారి కార్యాలయంలో అధికారులు సిబ్బంది అమరవీరులకు గురువారం నివాళులర్పించారు.రేంజి కార్యాలయంలో ఎఫ్ఆర్వో పూర్ణ చందర్, ఎఫ్డీఓ కార్యాలయంలో కార్యాలయ సూపరింటెండెంట్ గన్ను రామకృష్ణ లు అటవీ అమరబ్మ వీరుల చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రేంజి అధికారి పూర్ణ చందర్ మాట్లాడారు. అటవీ సంరక్షణకు ఎంతోమంది సిబ్బంది, అధికారులు తమ ప్రాణాలు త్యాగం చేసినట్లు వారి ఆశయాల సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రవీణ్ నాయక్,గౌరీ శంకర్,ఎఫ్బీవోలు శంకర్ రావు, యుగంధర్, గోపి కృష్ణ, భాస్కర్, శ్రీధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం

### పుష్కర ఘాట్ల పరిశీలన

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :

2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చెన్నూరు మండల కేంద్రంలోని గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురలీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పాఠశాలల అభివృద్ధి పనులు, అమృత్ 2.0 పథకం పనులు, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించడం జరుగుతుందని, వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో రాయడం, చదవడం, మాట్లాడడం నేర్పించాలని, వీటితో పాటు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో ప్రత్యేక బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ర్యాంకులు సాధించిన విద్యార్థులకు

# అభినందనలు

### - ఉపసంచాలకులు, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి దుర్గాప్రసాద్





మంచిర్యాల,సెప్టెంబర్11,సూర్య మేజర్ న్యూస్ :

మంచిర్యాల పట్టణంలో షెడ్యూల్ కులముల కళాశాల బాలుర వసతి గృహములో ఉంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకొని దుర్గం శంకర్ అనే కళాశాల బాలుర వసతి గృహ విద్యార్థి సీపీ గేట్ రాష్ట్రస్థాయి పరీక్షలో 21వ ర్యాంకు ను భౌతిక శాస్త్ర విభాగంలో సాధించి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో అడ్మిషన్ పొందారు. అదేవిధంగా ఆకుదారి రామ్ భూపాల్ విద్యార్థి బిపిఈడి విభాగంలో కాకతీయ యూనివర్సిటీలో మంచి ర్యాంకును సాధించి అడ్మిషన్ పొందారు.. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉపసంచాలకులు,జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి దుర్గ ప్రసాద్ గురువారం స్థానిక వసతి గృహంలో అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించి ఆశీస్సులు తెలియజేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కృషితో నాస్తి దుర్భిక్షం విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కొరకు నిరంతరం శ్రమిస్తే విజయం అనేది కష్టం కాదని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఎదగడానికి ఎంతో సహకరిస్తుందని, సరైన విద్యను పొందటం ద్వారానే సమాజంలో పేదరికం అనేది లేకుండా చేయొచ్చని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.. అనంతరం వసతిగృహ సంక్షేమ అధికారి సిహెచ్ కుమారస్వామి మాట్లాడుతూ వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశం చేసుకొని ఆ లక్ష సాధన కొరకు నిరంతరం శ్రమించాలని వీళ్ళ మాదిరిగానే ప్రతి విద్యార్థి మంచి ర్యాంకులు సాధిస్తూ ఉన్నత స్థానాల్లో నిలవాలని మనస్ఫూర్తిగా కోరుచున్నానని తెలిపారు. సన్మాన గ్రహీతలు ఆకు దారి రాంభూపాల్,దుర్గం శంకర్ ఉపసంచాలకులకి,వసతి గృహ సంక్షేమ అధికారికి ,ఈ అవకాశాలు ఇచ్చిన షెడ్యూల్ కులం అభివృద్ధి శాఖ డిపార్ట్మెంట్‌కి వసతి గృహానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు.

### టీజీపీస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం

# రాజీనామా చేయాలి

### - బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ డిమాండ్




బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:

గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తు గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతు దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టిజిఎస్పిసి చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అదేవిదంగా అందరి అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రత్యేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు. మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యం అయన ప్రశ్నించారు. ముఖ్యంగా 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టీజీపీఎస్సీ షీల్డ్ కవర్లో పేర్కొందని, ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు, తెలుగులో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారు. దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్. రెండు హాల్టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని గౌరవ హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమాఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగింది అని పోరాడినం, ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగిందని బడికల శ్రావణ్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భారస విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు అసంపెల్లి సంపత్, ఎండి ముస్తాఫ్ఫా,బెల్లం అరుణ్,సీపల్లి సాగర్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఆడెపు అరుణ్, చెన్నూరు పట్టణ అధ్యక్షులు ఎండి నాయబ్, వేమనపల్లి మండల అధ్యక్షులు బుర్రి రమేష్ గౌడ్, దాసరి నవీన్, సిహెచ్ రమేష్, రామిడి లక్ష్మీ కాంత్, చంద్రకిరణ్, బాపు నాయక్, రాజు యాదవ్, చెన్నూరు ప్రసాద్,అజయ్, డిఆర్ఎస్వి కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

## నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్

### - ఏఎస్పి కాజల్ సింగ్

**గుడిహత్నూర్ సెప్టెంబర్ 11 మేజర్ సూర్య న్యూస్:**

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ నిర్వహించామని ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండలంలోని మన్నూర్ గ్రామంలో గురువారం 100 మంది పోలీసులతో ఎస్సీ, బీసీ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ కాజల్ సింగ్ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 23 ద్విచక్ర వాహనాలు 1 ఆటో 1 మాక్స్‌ను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి పది లీటర్లు కళ్ళు స్వాధీనం



చేసుకొవడం జరిగిందన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యత గురించి వివరిస్తూ ఒక సీసీ కెమెరా 100 మందితో సమానమన్నారు. ప్రధాన కూడలిలో సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గంజాయి సేవించిన పండించిన దానితో వ్యాపారం చేసిన చట్ట రీత్యా నేరం అన్నారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరు పాటించి వాహన ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా అమ్మితే పోలీసుల దృష్టికి తేవాలన్నారు. గ్రామంలో ఎవరు కూడా రాత్రి సమయంలో అనవసరంగా తిరగరాదన్నారు. ఈవ్ టీచింగ్ మరియు మహిళలను వేధించరాదన్నారు. యువకులు గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ బండారి రాజు, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్, ఇచ్చోడ ఎస్సై. పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం కురిసింది

**మామడ, సెప్టెంబర్ 11 మేజర్ సూర్య న్యూస్:**

మామడ మండలం పొన్కల్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు వర్షం



ఉపశమనం కలిగించింది. అయితే, చేతికి వచ్చిన మొక్కజొన్న పంట నేలకొరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం సంత ఉన్నందున వర్షం కారణంగా చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

### టోల్ ప్లాజా వద్ద రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

## ఘనంగా స్వాగతం పలికిన ఆడే గజేందర్

**నేరడిగొండ సెప్టెంబర్ 11 సూర్య మెజర్ న్యూస్**

రాష్ట్ర తెలంగాణ మంత్రి, అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి జూపల్లి కృష్ణారావుకు గురువారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇన్చార్జి ఆడే గజేందర్ టోల్ ప్లాజా వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. బోథ్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి రావడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ తో పాటు మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జామియత్ ఉలమా ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ముఫ్తీ ముబీన్ ఖాస్మీ మరోసారి ఎన్నిక

**కాగజ్నగర్ టౌన్ సూర్య మెజర్ న్యూస్**

జామియత్ ఉలమా ఆసిఫాబాద్ జిల్లా రెండవ టర్మ్‌కి కొత్త కమిటీ గురువారం (సెప్టెంబర్ 11, 2025) కాగజ్‌నగర్ 14వ వార్డు జామియా మెహబూబియా మద్రసాలో ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి మౌలానా అబ్దుల్లా అంసారీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జామియత్ ఉలమా తెలంగాణ ఆంధ్ర అధ్యక్షులు హజ్రత్ మౌలానా హాఫిజ్ పీర్ షబ్బీర్, జామియత్ ఉలమా తెలంగాణ ఆంధ్ర జనరల్ సెక్రటరీ హాఫిజ్ పీర్ ఖాలిక్ సబీర్, పరిశీలకులుగా నర్మల్‌కు చెందిన హజ్రత్ మౌలానా ముఫ్తీ ఇల్యాస్ అహ్మద్ హమీద్ ఖాస్మీ హాజరై జామియత్ ఉలమా యొక్క లక్ష్యాలు, ప్రాముఖ్యత, రాజ్యాంగం, మానిఫెస్టోపై విశదీకరించారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. పాట్రన్లుజి హజ్రత్ మౌలానా మహ్మద్ మొహ్సిన్ అలీ మజహేరీ హజ్రత్ మౌలానా అబ్దుర్ రహీం ఖాస్మీ హజ్రత్ ముఫ్తీ ముబీన్ అహ్మద్ సయ్యద్ మునీర్ అహ్మద్ షటాషీ కార్యవర్గం అధ్యక్షుడు: ముఫ్తీ ముబీన్ అహ్మద్ ఖాస్మీ (కాగజ్‌నగర్) ఉపాధ్యక్షులు: హాఫిజ్ సయ్యద్ మునీర్ అహ్మద్ షటాషీ (జైనూర్), మౌలానా ఇజాజ్ ఖాస్మీ (కాగజ్‌నగర్), హాఫిజ్ తాహిర్ హష్మీ (ఆసిఫాబాద్), ముఫ్తీ రఫీక్ (సిర్పూర్) జనరల్ సెక్రటరీ: మౌలానా మేరాజుద్దీన్ (బేటి జైనూర్) అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు: మౌలానా అలీమ్ హుసైని (కాగజ్‌నగర్), హాఫిజ్ అష్రఫ్ అలీ (ఆసిఫాబాద్), మౌలానా హరూన్ రషీద్ ఖాస్మీ (ఝరి) ఖజాంచి: ముఫ్తీ షేక్ సాదిక్ అసిస్టెంట్ ఖజాంచి: హాఫిజ్ ఇస్రార్, హాఫిజ్ ఇమ్తియాజ్ ఖాన్ (కాగజ్‌నగర్) ప్రత్యేక అతిథులు హాఫిజ్ అహ్మద్ అమీన్ (సదర్ మద్రసా జామియా మెహబూబియా), నయీమ్ (ఎంఐఎం సెక్రటరీ, కాగజ్‌నగర్), నజీబ్-ఉర్-రహ్మాన్ (యూత్ సెక్రటరీ, కాగజ్‌నగర్), సులేమాన్ బిన్ సల్మాన్ (ఎన్ఆర్ఐ), మొయిన్ సాబ్రీ (మోటివేషనల్ ఛానల్), హాఫిజ్ తౌసీఫ్ (ఓనర్ హఫీజ్ బేకరీ), మౌలానా తాలిబ్ బిన్ ఈసా (ప్రెసిడెంట్ లోకల్ జామియత్ ఉలమా, కాగజ్‌నగర్), మౌలానా ఉసామా (సిర్పూర్), మౌలానా షహ్బాజ్ (లోకల్ జనరల్ సెక్రటరీ జామియత్ ఉలమా, కాగజ్‌నగర్), హాఫిజ్ జమీర్నుద్దీన్ (కాంట్రాక్టర్), హాఫిజ్ మునవ్వర్నుద్దీన్ (ఓనర్ సా మిల్ సగ్వాన్), హాఫిజ్ అహ్మద్ (టీచర్, మైనారిటీ స్కూల్ బుల్లా), హాఫిజ్ సయ్యద్ ఘౌస్ (ఇట్లు కాంట్రాక్టర్), ముఫ్తీ అబ్దుల్ హకీమ్ (కిరమేరి), హాఫిజ్ ఆఫీసర్ (ఫాస్ట్ ఫుడ్ యజమాని, కిరమేరి), మౌలానా అబ్దుల్ జబ్బార్ జైద్ (దీనీ పండితుడు, జైనూర్), మౌలానా మొఆజ్ బిన్ యాఫీ (జైనూర్) తదితర మస్జిద్ ఇమామ్‌లు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ అధికారి పర్యటన

**రెబ్బెన, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి పర్యావరణ మరియు అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్ బెల్లంపల్లి ఏరియాలో జిఎం ఎం విజయభాస్కర్ రెడ్డి తో కలిసి గురువారం పర్యటించారు. గోలేటి



ఉపరితల గని పరిధిలోని అటవీ శాఖ భూములు, వృక్షాల వివరాలను ఏరియా అధికారుల ద్వారా తెలుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకొని జిల్లా అటవీశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. గోలేటి ఉపరితలగని అటవీశాఖ అనుమతులు త్వరగా వచ్చేలా చూస్తున్నామని తెలిపారు. గోలేటి సిహెచ్‌పి వద్ద మొక్కలు నాటారు. గతంలో నాటిన మొక్కలను పరిశీలించారు. అటవీ భూములను పరిరక్షించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎస్ తిరుపతి, బయ్యా మొగిలి, ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు, గోలేటి ఓసి పిఓ ఎన్ ఉమాకాంత్, సిహెచ్పి ఇంచార్జి కోటయ్య, ఎస్టేట్ అధికారులు సాగర్, రజినీకాంత్ , జూనియర్ ఫారెస్ట్ అధికారిణి సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్

**నేరడగొండ సెప్టెంబర్ 11 సూర్య మెజర్ న్యూస్**

మండలంలోని కుమారి గ్రామ పిఎసిహెచ్ చైర్మన్ మందుల రమేష్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర మంత్రి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి జూపల్లి కృష్ణారావు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడె గజేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి రాష్ట్రమంత్రి జూపల్లి చేతుల కృష్ణారావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మందుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈయన వెంట గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### ఏరియాను సందర్శించిన

## డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ అధికారి

**మందమర్రి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు గురువారం మందమర్రి ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఆయనకు ఘన స్వాగతం పలికి జ్ఞాపికగా పూల మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్



కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తో కలిసి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు ఏరియా అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కేకే ఓసీపీ, పి.ఓ.బి ప్లాంటును సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. కేకే ఓసీ లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పి.ఓ.బి ప్లాంట్ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రామరాజు, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, ఏరియ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

### శ్రీరాంపూర్ ఏరియా, సింగరేణి

## 2025-26 వార్షిక క్రీడలు

### - బాస్కెట్బాల్ పోటీలు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి 2025-26 వార్షిక క్రీడల్లో భాగంగా బాస్కెట్బాల్ పోటీలు నిర్వహించబడ్డాయి. మొదటి





మ్యాచ్: ఆర్ కె 7 గ్రూప్, ఆర్ కె 6 గ్రూప్ పై గెలిచింది. రెండవ మ్యాచ్: అదర్ డిపార్ట్మెంట్ గ్రూప్, ఎస్ ఆర్ పి గ్రూప్ పై గెలిచింది. ఫైనల్ మ్యాచ్: అదర్స్ గ్రూప్ మరియు ఆర్కే సెవెన్ గ్రూప్ మధ్య జరిగిన మ్యాచ్ లో అదర్స్ గ్రూప్ విజేతగా నిలిచింది. ఆర్కే సెవెన్ గ్రూప్ రన్నరప్ గా నిలిచింది.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో రాంపూర్ విద్యార్థుల ఘనత

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో రాంపూర్ శ్రీ సరస్వతి విద్యాపీఠం విద్యార్థుల ఘనత సాధించారు.తెలంగాణ నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం చొక్కారాంనగర్, రాంపూర్ విద్యార్థులు మంచిర్యాల విభాగ్ తరుపున పాల్గొని,రాష్ట్ర స్థాయిలో తృతీయ ఓవరల్ ఛాంపియన్ షిప్ గెలుచుకునట్టు ప్రదనాచర్యులు తెలిపారు.వ్యక్తిగతంగా కిషోర 17 విభాగంలో ఎన్. రాజుకుమార్ 10 వ తరగతి,జావెలిన్ త్రో,హమ్మర్ త్రో లో మొదటి స్థానం సాధించి, వ్యక్తి గత ఛాంపియన్ షిప్ అందుకున్నాడు. అదేవిధంగా శిశు 12 విభాగంలో బి. నగేష్ 5 వ తరగతి 100 మీ,200 మీ,400 మీ. లో ప్రథమ స్థానాలు గెలుపొంది ,వ్యక్తిగత ఛాంపియన్ అందుకున్నాడు అని తెలిపారు.మొత్తంగా 9 మంది విద్యార్థులు అక్టోబర్ లో 6,7 తేదీలలో బెంగుళూర్ లో జరిగే క్షేత్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రబంధకారిని, ఆచార్యులు అభినందించారు. శిక్షణ ఇచ్చిన పిఈటిలు జే. సంతోష్, జైరామ్ ను ప్రబందకారిని అభినందించారు,ప్రదనాచర్యులు రావుల రామన్న తెలిపారు.



# పిడుగు పాటుతో ఎద్దు మృతి

**పెంబి, సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్:**

పిడుగు పాటుతో పేద రైతు ఎద్దు మృతి చెందిన ఘటన పెంబి మండలంలోని గుమ్మేనా (కోలాం గుడా) లో జరిగింది. గుమ్మేనా కోలాం



గూడా కు చెందిన టేకం భీమ్ రావు అనే రైతు తన పంట చేనులో మేత కోసం ఉంచిన ఎద్దు పై బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడటంతో తన ఎద్దు మృతి చెందిదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మృతి చెందిన ఎద్దు విలువ యాబై వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# కస్తూర్బా పాఠశాలలో మెడికల్ క్యాంప్

**లోకేశ్వరం,సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని కస్తూర్బా పాఠశాలలో లోకేశ్వరం ప్రాథమిక ఆసుపత్రి ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు విద్యార్థులకు వైద్య పరీక్షలునిర్వహించారు.అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు



తీసుకోవాలని తెలియజేశారు.అలాగే పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతిరోజు యోగా మరియు సూర్య నమస్కారాలు చేస్తే ఆరోగ్యంగా ఉంటారని మరిన్ని సలహాలు తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దిగ్విజయ్ దివస్

**భైంసా టౌన్,సెప్టెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాలరావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో "దిగ్విజయ్ దివస్" దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాలలో చికాగో లో వివేకనందుడు ఉపన్యాసించిన సందర్భాన్ని పురస్కరించుకొని



కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఐఐటి తెలుగు అధ్యాపకులు ఉల్లెంగుల ముత్యం మాట్లాడుతూ స్వామి వివేకానంద గారి ఉపన్యాసం జాతికి ఎంతగానో ఉపయోగపడతాయని యువకుల లోపల తేజస్విత కరుణ , దయ అనే విషయాలతోని వ్యక్తి ఆత్మవిశ్వాసాన్ని తయారు చేసుకొని యువకులు దేశానికి ఉపయోగపడతారని ఇలాంటి ఉపన్యాసం ద్వారా వ్యక్తులు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని తెలియజేయడం జరిగింది . భారతదేశంలో సనాతన ధర్మం చాలా గొప్పది అని అన్ని ధర్మాలకు భారతదేశంలో ధర్మం జవాబుదారీగా ఉంటుందని అన్ని ధర్మాలు సమ్మేళమే భారతదేశం సనాతన ధర్మం. అని సనాతన ధర్మం చాలా గొప్పది దీని వెనుక ఎందరో మహానుభావులు యొక్క స్ఫూర్తి ఉందని అలాంటి వ్యక్తులు స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మిక చింతనతో వ్యక్తి యొక్క వికాసాన్ని చేయడం జరిగింది. మరియు స్వామి వివేకానంద మాట్లాడుతూ భారతదేశం అందరూ సోదరీ భావన కలిగి ఉంటారని యావత్ ప్రపంచానికి ఒక దిక్సూచిగా తోడ్పడుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ, బలమే జీవనం బలహీనతే మరణం అన్న వివేకానందుని మాటలను మరవకూడదని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు సూచించారు కావున యువత దృఢమైన హక్కు సంఖ్యలో వంటి ఆలోచనలను కలిగి ఉండాలని వారన్నారు.ఈ కార్యక్రమాన్నీ చరిత్ర అధ్యాపకులు డా.పీజీ రెడ్డి నిర్వహించారు.ఇంకా వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారానికి సిఐటియు ఆధ్వర్యంలో బ్యాలెట్ ఓటింగ్

## - అభిప్రాయసేకరణకు స్వచ్ఛందంగా పాల్గొన్న సింగరేణి కార్మికులు
## - కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో నిరంతర పోరాటం
## - సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

**మందమర్రి, సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**




సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు సొంతిల్లు కావాలా... క్వార్టర్ కావాలా రెండింటిలో ఏది కావాలో అభిప్రాయం కోసం నిర్వహించిన ఓటింగ్ లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న బ్యాలెట్ ఓటింగ్ లో మొదటి రోజు గురువారం మందమర్రి ఏరియాలో అన్ని గనుల్లో, డిపార్ట్ మెంట్లలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటింగ్ లో యూనియన్ లకు అతీతంగా కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు సొంత ఇల్లు కావాలని గత మూడు సంవత్సరాలుగా విరామం లేకుండా రాజీలేని పోరాటం చేస్తున్నామని, గత రెండు సంవత్సరాల క్రితం ఆమరణ దీక్ష చేసి యాజమాన్యం, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ సింగరేణిలో గెలిచిన సంఘాలు కానీ, ప్రభుత్వం కానీ, యాజమాన్యం కానీ చొరవ చూపడం లేదని అన్నారు. సింగరేణి మూతపడిన పడిన ప్రాంతాల్లో సంస్థకు చెందిన వందల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయ్యిందని, ప్రభుత్వం కార్మికేతరులకు క్వార్టర్ లను కేటాయిస్తుందని, సుమారు 13000 వేల క్వార్టర్లు ఇప్పటివరకు ఇల్లీగల్ అయ్యాయని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటివరకు దిగిపోయిన తరవాత కార్మికుడికి సొంత ఇల్లు లేకుండా అనాథగా మిగిలిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సొంతింటి కల కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఓటింగ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తే యాజమాన్యంతో కుమ్మక్కైన ఏఐటీయూసి, ఐఎన్టీయూసీ రెండు సంఘాలు అడ్డుకునే ప్రయత్నం చేశాయని మండిపడ్డారు.



కార్మికుల సంక్షేమ కోసం కృషి చేయాల్సిన కార్మిక సంఘాలు యాజమాన్యం పంచన చేరి కార్మికులకు ద్రోహం చేయడం సరైనది కాదని సంఘాల తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సింగరేణి సంస్థకు చెందిన భూమి వేల ఎకరాల ఖాళీ స్థలాలు ఉన్నాయని, నివాసయోగ్యానికి అనుగుణంగా లేని క్వార్టర్‌లను తొలగించి అపార్ట్మెంట్ నిర్మించుకునేందుకు ఇవ్వాలని, లేని పక్షంలో సొంతగా ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు కార్మికులకు 240 గజాల స్థలం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రభుత్వ సంఘంగా ఉన్న ఐఎన్టియుసి, కార్మిక గుర్తింపు సంఘం ఏఐటీయూసీ రెండు సంఘాలు రేపు జరగబోయే స్ట్రక్చర్ మీటింగ్ లో చర్చించి విధి విధానాలు రూపొందించి సొంతింటి పథకం సాధించాలని, లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో కార్మికులే బుద్ధి చెబుతారని, మీరు చేసిన వాగ్దానం మేరకు రాబోయే ఎన్నికల లోపు ప్రభుత్వం, యాజమాన్యంతో అగ్రిమెంట్ చేసి, విధి నిర్వహణ సంస్థ కమిటీ వేసి కార్మికుడు తన విధుల నుండి దిగి పోయేనాటికి సొంత ఇల్లు ఉండే విధంగా ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోలింగ్ కార్యక్రమానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురైనప్పటికీ కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలింగ్ లో పాల్గొన్న కార్మికులకు సిఐటియు తరఫున విప్లవాభి వందనాలు తెలిపారు. కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తామని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో సిఐటియు చేపట్టనున్న కార్యక్రమాలకు కార్మికులు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు సాంబార్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, నాయకులు చైతన్య రెడ్డి, అన్ని ఏరియాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ ఈజ్గామ్‌లో రాయితీ సిలిండర్ల పట్టివేత
## హెూటళ్లపై దాడులు 17 డొమెస్టిక్ సిలిండర్లు సీజ్

**కాగజ్నగర్ టౌన్ సెప్టెంబర్ 11 సూర్య మెజర్ న్యూస్**

కలెక్టర్ పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, స్థానిక తహసీల్దార్ మధుకర్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం కాగజ్‌నగర్, ఈజ్గామ్ ప్రాంతాల్లోని పలు హెూటళ్లపై దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హెూటళ్లలో అక్రమంగా వినియోగిస్తున్న 17 డొమెస్టిక్ రాయితీ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసి సీజ్ చేశారు. దాడుల్లో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, స్థానిక ఆర్ఐ సిద్ధార్థ పాల్గొన్నారు.

### సీజ్ చేసిన హెూటళ్లు :

కాకతీయ మెస్ (పెట్రోల్ పంప్), శ్రీ అన్నపూర్ణ హెూటల్ (పెట్రోల్ పంప్), రూమన్ కళ్యాణి బిర్యానీ, ఆదిత్య పర్మిట్ రూమ్, శ్రీ హెూటల్ (మార్కెట్ ఏరియా), పంకజ్ దాభా (ఈజ్గామ్), సంగీత హెూటల్ (నజ్రుల్నగర్), సలాసర్ స్వీట్ హౌస్ (కాగజ్‌నగర్) ఈ హెూటళ్ల యజమానులపై చర్యలకు సంబంధించి పై అధికారులకు నివేదిక సమర్పించినట్లు అధికారులు తెలిపారు. హెూటళ్లు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని, రాయితీ సిలిండర్ల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.



# ఆకార్ ఎగ్జిబిషన్
## ఇన్విటేషన్ కార్డ్ ఇనాగిరేషన్

**నిర్మల్ సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్, శంషాబాద్ లో టెంట్ డెకొర్ ఆసియా -సౌత్ తెలంగాణ టెంట్ డీలర్స్ వెల్ఫేర్ ఆర్గనైజషన్, అల్ ఇండియా టెంట్ డీలర్స్ వెల్ఫేర్ ఆర్గనైజషన్ సంయుక్తంగా నిర్వహించుచున్న ఆకార్ ఎగ్జిబిషన్ 19,20,21 సెప్టెంబర్ రోజున జరగనున్నది. ఈ కార్యక్రమానికి సంభంధించి ఈ రోజు ఇన్విటేషన్ కార్డ్ ఇనాగిరేషన్ స్థానిక దివ్య గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమం లో టెంట్ హౌస్ తరఫున జిల్లా అధ్యక్షులు కిషోర్ కౌట్లేకర్, ప్రధాన కార్యదర్శి షేక్ ముజహిద్, కోశాధికారి గోనె రాజు, స్థానిక టెంట్ హౌస్ సభ్యులు, క్యాటరింగ్ అసోసియేషన్ తరఫున పి యన్ మూర్తి, లైట్ హౌస్ అసోసియేషన్ తరఫున ప్రధాన కార్యదర్శి మంత్రి విట్టల్, సభ్యులు, ఫ్లవర్ డెకొరేషన్తరఫున గౌరంగ్, ముబీన్,సభ్యులు పాల్గొన్నారు.



